మిసిమి

(A Telugu Fortnightly)

0-7-1990

మిసిమి

MISIMI

(A Telugu Fortnightly)

పుటి 1 | **10-7-1990** | సంచిక **10**

విషయసూచిక

మానవుడిలోని అతీతాంశ

— ముదిగొండ వీరభద్ర శాస్త్రి

ఒక రూపాయి

మానవుడిలోని అతీతాంశ

మానవేతిహాసంలో ఒక ప్రముఖ ఘట్ట
ిథావించదగిన 20వ శతాబ్దం అప్పుడే
ళ్లి ముదివగ్గయిపోయింది. ఆశలతో,
ుత్సుకతో, ఉత్సాహంతో జనం అవత
నమున్న 21వ శతాబ్దం వైపు మునికా
ై నిలిచి మెడ నిక్కించి చూస్తున్నారు.
ి సందర్భంలో ఈనాటి విశ్వంలో
ానవ సమాజ స్థితిగతులను గూర్చి ఒక
్యావలోకనం చేయడం సముచితంగా
ుంటుంది.

ఆధునిక యుగ లక్షణాలుగా రెండు
ధాన అంశాలను గుర్తిస్తున్నారు. ఒకటి
ానికి పెరిగిపోతూ ఉన్న ఇంకా అనం
ంగానే మిగిలిపోతూ ఉన్న శాస్త్ర,
ాంకేతిక విజ్ఞానాభివృద్ధి. ఏ కాలంలోనైనా
ానవుడికి ఎంతో కొంత విజ్ఞానం
ుండా ఉన్నదా? అయితే మానవుని
ుమటి విజ్ఞానం ఈనాటి విజ్ఞానంతో
ోల్చి చూస్తే పరిగణనలోకే రాకపో
ు. ఈ మార్పు ఒక్క పరిమాణం
ే కాకుండా గుణంలో కూడా
ున్నట్లు గమనించ వచ్చు. మునుపు
ుక్తిగా కానీ, సమాజపరంగా కానీ
ిమితమైన స్వల్ప పరిధిలో మాత్రమే
ూరించి మానవుడు తృప్తి పొందే
ు. క్రమక్రమంగా ఆ ఆవరణల
ు తొలగిపోయి, పరిధి విశాలతర
ూ వచ్చింది. వామనుడు త్రివిక్రము
ి కథకు ఆధునిక మానవుడు నాయకు
ాడు. విజ్ఞానం పరిసరాలను దాటి
ిలేవి అనంత విశ్వందాకా ఎగసి పోతు
ి. ఈ విజ్ఞాన సముపార్జనలో క్రమక్ర
ంగా వేగాధిక్యం ఎక్కువవుతూ అలవో
ాగా సాగిన మారుతం ఝుంఝుంగా ప్రస
రించినట్లు సర్వదిశలనూ కమ్మివేస్తు
న్నది. గత శతాబ్దపు అంతంలోగానీ, ఈ
శతాబ్దపు ప్రారంభంలోగానీ ఊహించనైనా
ఊహించని విషయాలు నేడు మానవునికి
కరతలామలకాలుగా ఉన్నాయి.

ఇక ఆధునికతకు రెండవ కొలమానం
పరోక్ష జ్ఞానం స్థానే ప్రత్యక్ష జ్ఞానానికి
ప్రాధాన్యం కలగడం. పూర్వకాలంలో
మానవుడి విజ్ఞానం అనుమాన ప్రమా
ణంతో కొంత ఆప్తవాక్యం మేరకు కొంత,
భయభ్రాంతులచేత రూపొందించుకొ
న్నది. అది పూర్తిగా ప్రత్యక్ష జ్ఞానం కానీ
యదార్థ నిరూపణకు వీలైన స్పష్టమైన
జ్ఞానం కానీ కాదు. నాడు మానవ జీవి
తాన్ని నడిపించినవి విశ్వాసం, నమ్మకం.
అందుచేత ఆ విధంగా సంపాదించిన
జ్ఞానం స్వేచ్ఛారహితమైన అంధానుస
రణం. అది వికాసం కానేరదు. నవ్య
విజ్ఞానం హేతువాద దృష్టి కలిగించి
ప్రశ్నించే స్వేచ్ఛను, అవకాశాన్ని సము
కూర్చి మానవుని ముందుకు తీసుకుపో
తున్నది.

ఆధునికతా లక్షణాలుగా వీటిని పలు
వురు అంగీకరించారు. అయితే ఈ విధ
మైన ఆధునిక విజ్ఞాన ప్రగతిని సంపాదించ
డానికి మానవుడు చెల్లిస్తున్న మూల్యం
ఏమిటి? ఈ ప్రశ్న పలువురు భావుకు
లను కలవర పెడుతూనే ఉన్నది.
ఈనాటి విజ్ఞానం అందుబాటులోకి రాక
పూర్వం మానవ సమాజంలో ఉన్న సుఖ
శాంతులు నేడు ఉన్నాయా? మానవుడు
సంతృప్తికరంగా జీవిస్తున్నాడా? ఇటు
వంటి ప్రశ్నలు లేవదీసే ప్రయత్నం చేస్తే

దానికి చాదస్తంగానో, వట్టి పుణ్యానికి ఆందోళన చెందే పిరికి మనస్తత్వంగానో ఖండించేవారి సంఖ్య స్వల్పం కాదు.

ఇంతగా నాగరికత బలపడటానికి పూర్వం మానవ జీవితంలో ఇన్ని ఒడుదుడుకులు లేకుండా మొత్తం మీద సంతృప్తి ఉండేదని చెబితే అది అతిశయోక్తి కాదు. ఈనాడు విజ్ఞానం వస్తుసమృద్ధి కోసం ఒక సాధనంగా ఉపకరిస్తున్నది. ఇంతటి మార్పులు రాని ఆ కాలంలో ఆ సమాజం కూడా ఒక విధంగా సమృద్ధిమంతంగానే ఉన్నదనవచ్చు. అందుకు కారణం ఆనాటి అవసరాలు తక్కువగా ఉండటం కావచ్చు. అయితే అవసరాలు తీరటం అన్నది సమాజంలో కొందరిపట్లనే సాధ్యం అయి ఉండవచ్చు. ఆధునిక విజ్ఞానం అవసరాల, సౌకర్యాల లభ్యతను మరింత విశాలతరం చేసింది.

ఆధునిక విజ్ఞాన అవసరాల సర్దుబాటును విస్తృతం చేయడంతోబాటు అవసరాల సంఖ్యను కూడా అధికతరం చేస్తున్న మాట కాదనడానికి వీలులేదు. ఈ విధానంలో అవసరాలకు, అవి తీరడానికి మధ్య అఖాతం కొనసాగుతూనే ఉన్నది. అందు చేత ఒక విధమైన అసంతృప్తి ఉన్నవారికి లేనివారికి మధ్య అఘాతం అంతరించే వీలుకనబడటం లేదు. క్రమక్రమంగా ఆధునిక విజ్ఞాన అభివృద్ధిపై మానవుడికి మొగం మొత్తుతున్నదా?

విజ్ఞాన శాస్త్రాభివృద్ధి ఇటీవలి కాలంలో తెచ్చిపెడుతున్న కొత్త తంటాలు కూడా మానవుణ్ణి భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. ఎప్పుడో, ఏ క్షణానో యుద్ధాగ్ని ప్రజ్వరిల్లితే యావత్ప్రపంచం అందులో ఒక సమిధ అయి భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదం వెన్నంటి ఉన్నది. విజ్ఞతతో వ్యవహరించి, మానవ సమా యుద్ధభయాన్ని తొలగించుకో గలిగి పరిసరాలను శాశ్వతమైన వనరులను ఆ నిక విజ్ఞానం ఎంతగానో కలుషి చేస్తున్నది. చిరకాలంగా పదిల ఉంటూ వచ్చిన ప్రకృతి ధర్మాలను సమతులనాన్ని తలక్రిందులు భూమిపై తన ఆవాసాన్ని ప్రమాద తంగా మార్చుకొంటున్నాడు వుడు. ఇదంతా చూస్తూ ఉంటే శతకో ఉపాయాలకు అనంతకోటి దరిద్రా ఉంది పరిస్థితి.

ఈ సమీక్ష వలన మరొక ప్ర వేసుకోవలసి వస్తున్నది. అది క్రొత్త ప్ర ఏమీ కాదు. రవీంద్రనాథ టాగూ మాట్లాడుతూ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వివరణ చేశారు. ''ప్రకృతిని అవగా చేసుకోవటంలో రెండు విభిన్న ధ్ థాలు అనుసరించవచ్చు. మొదటిది సమస్త ప్రపంచం మానవ జాతిపైన ఆ పడి దానితో ముడిపడి ఉన్నట్లుగా భా చటం. రెండవది మానవ జాతి సంబంధం లేకుండా సమస్త ప్రపం దానికదే ఒక వాస్తవికతా అని గ్ర చడం'. ఈ రెండు దృక్పథాల్లోనూ మొ టిది మానవుడి ఊహ కాగా రెండ ఆధునిక శాస్త్రం అవగాహనగా కనిపి న్నది'' అని కూడా ఆయన అన్నారు

ఇంతవరకు ప్రపంచంలో మేధాశక్తిని బుద్ధిని వినియోగించి ఉన్నత పదవి అందుకున్నది ఒక్క మానవుడే కు ప్రపంచానికి, సృష్టికి తాత్త్విక వివర చేయగల మానవుడు తనతో సంబంధ లేని విశ్వక్రమాన్ని ఊహించుకో కూడదు కూడా. తనకు విశ్వానికి పరస్పర ఆధా ఆధేయ సంబంధాలు ఉన్నాయని గుర్తిం కుండా ప్రపంచాన్ని సంబంధం లేని వేరై

ప్పుగా స్వీకరించడం చేత సంతులనం, ానిని బట్టి సంక్షేమం చెడిపోయే పరిస్థితి ర్పడుతున్నది. ఐన్‌స్టీన్ వివరించిన ెండవ దృక్పథం ఈ దుస్థితికి కారణమ ుతుంది. దురదృష్టవశాత్తు శాస్త్ర దృష్టి ది కావడం చేత కొన్ని అనర్థాలు ఇప్ప ుకే ఏర్పడటం, క్రమంగా మరిన్ని అన ుకు కలిగే సూచనలు కనబడటం సంభ ించింది.

మరోవిధంగా చూస్తే ఐన్‌స్టీన్ వివరిం ిన మొదటి దృక్పథం సర్వసామాన్యంగా ఆధునిక విజ్ఞాన యుగారంభం వరకు ప్రాచుర్యంలో ఉంటూ వచ్చిన దృక్పథం. ఈ దృక్పథానికి మరింత బలాన్ని చేకూ ర్చినది మానవుని పూర్వపు ధార్మిక, ైతిక దృక్పథం. నేల విడిచిన సాము కూడదనే సంయమనంతో పూర్వపు మానవుడు తనకు తన పరిసరాలకు మధ్య ఆత్మీయతాను బంధాన్ని, సమతౌల్యాన్ని పాదించడం విశేషం అనుకుంటున్నాడు. అవసరాలనేవి అంతులేనివి అనే స్పృహతో ఆశపాశము తాకనున్ నిడు లేదంతము' అని బుద్ధి చెప్పుకున్నాడు. అవసరాలు అనుభవం వల్ల తీరడమనేది ఉండదని కుక వాటికి సంబంధించిన తృష్ణను యించాలని ధార్మిక విశ్వాసం బోధిం ింది. సంతృప్తి అనేది వస్తు ప్రపంచానికి ంబంధించిన అంశం కాదని, మానసికమై దని వివరిస్తూ, మానసిక స్థాయికంటే ిలువత్తరమైన ఆధ్యాత్మిక స్థాయిని అలవర డానికి పూర్వులు ప్రయత్నించారు. ఏ ర్థతిలో ఉండే లోపాలు ఆ పద్ధతిలో ున్నా ఆధునిక యుగం కంటే అపూర్వ ుగమే మానవ సమాజంలో ఎక్కువ ంతృప్తిని, సత్ఫలితాలను కలిగించినట్లు పడుతున్నది.

ఇంకొక విధంగా ఆలోచిస్తే ఆధునిక మానవుడు వయస్సు వచ్చిన సంతానంలా ప్రవర్తించి, కట్టుబాట్లను ఉల్లంఘించ డంలో స్వాతంత్ర్యం వహించి, తనకు తానుగా అసంతృప్తిని కొనితెచ్చు కొన్నాడా! అని ఆలోచించవలసిన అవ సరం కనబడుతున్నది. ఆ దృష్టితో తత్కార్యం ఉన్న లక్ష్యాలు, గమ్యాలు, విశ్వాసాలు, నియమాలు పోగొట్టుకొని తన పేరు, తాను మరచిన ఈగవలె తన వ్యక్తిత్వం తనకే తెలియని విషమ పరిస్థి తిలో చిక్కుకున్నాడని వివరించేవారు ఉన్నారు.

విజ్ఞానయుగ స్ఫూర్తి మానవుని ఇతర జీవిత రంగాలపైన కూడా తన ప్రభా వాన్ని చూపింది. ముఖ్యంగా స్వేచ్ఛాపి పాస అధికమైన తరువాత ఆధ్యాత్మిక, నైతిక నియమాలను పునఃపరిశీలించడమే కాక సామాజిక వ్యవస్థను కూడా మార్పు చేసికొనేటందుకు ప్రయత్నాలు జరిగి నాయి. సర్వమానవ సమానత్వం, ప్రజా స్వామ్యం మొదలైన భావాలకు ప్రేరణ లభించింది. సామ్యవాదం, పెట్టుబడిదారి విధానం మొదలైన అనేక రాజకీయ వ్యవ స్థలు, విప్లవాలు, సైనిక పాలన నియం తృత్వం వేరువేరు కాలాల్లో వేరువేరు దేశాలలో అమలులో ఉంది. చిట్టచివరకు ఏ ఒక్క విధానం కూడా సార్వత్రిక సంతృప్తిని ఇవ్వలేకపోవడం గమని స్తున్నాం. అంతర్జాతీయ దృక్పథంతో ఆలోచించి, వసుధైక కుటుంబమని సిద్ధాం తాలు చెప్పినా వాస్తవ జీవితంలో ఇంకా ఇంకా కుంచించుకొని పోయి ప్రాదేశిక, భాషా, కుల, మతాది తత్వాలను విశ్వం అంతటా ఆదరించటమే జరుగుతు న్నది. ఇవన్నీ చూస్తే స్వార్థపూరిత

దృష్టితో యథానుకూలంగా పరస్పర భిన్నమైన వేరువేరు స్థాయిలలో ఆలోచించడం, ప్రవర్తించడం మానవుడు మానుకోలేదు. పూర్వపు ఏ నమ్మకాలను, ఆచారాలను మానవుడు ఆధునిక యుగంలో తిరస్కరించాడో, వాటినే రూపాంతరంగా ఈనాటికీ శిరసా వహిస్తున్నామని గుర్తించవలసి వస్తున్నది. అయితే వాటితోపాటు పూర్వం అమలులో ఉండిన కొన్ని సదాశయాలను, సదాచారాలను, సన్నియమాలను అవి తిరిగి నెలకొనడానికి బొత్తిగా ఆస్కారం లేనంతగా ధ్వంసం చేయడం మాత్రం జరిగింది. వాటిస్థానే అటువంటి విలువలు కల ఉపయోగకరమైన భావనలను తిరిగి ప్రవేశ పెట్టడానికి దౌర్బల్యం కూడా సమాజాన్ని ఆవరించి ఉన్నది.

ఈ పరిస్థితులలో నైతిక మూల్యాలను శాశ్వత ప్రాతిపదికపై ఏర్పరచు కోవడానికి తగిన సత్వర చర్యలను మానవుడు అనుభవంతో, వివేకంతో తీసుకోవలసిన సమయం ఆసన్నమయింది. ఎప్పుడో ఒక తత్త్వవేత్త చెప్పినట్లు భగవంతుడనే వాడు లేడని గట్టిగా విశ్వాసం ఉంటే, ఆ భగవంతుడి నిర్వచనానికి సరిపడే లక్షణాలుకల ఒక ఊహాతీతశక్తి, ఉనికిని ఊహించడం అత్యవసరం అన్నట్లు పోయిన విలువలను పునఃప్రతిష్ఠించుకోవడంలో మానవుడు తీవ్రమైన ఆలోచన, కృషి చేయకతప్పదు. భౌతికమైన ఉనికి, ప్రాపంచికమైన వాస్తవికత ఎంత ముఖ్యమో, మానవునిలో అంతే ముఖ్యమయిన మరొక అతీతాంశ ఉన్నదని పలువురు చింతకులు భావుకులు ప్రతిపాదించే ఉన్నారు. మానవునిలోని సాధారణ భాగం విఫలమైనపుడు మానవ వ్యవహారాలను అదుపులోనికి తీసుకొని సక్రమ మార్గానికి మళ్లించే, మళ్లించగల విశిష్ట అంశమే ఆ అతీతాంశ.

మానవుడికి తన్నుగూర్చి తాను యోజించుకోగల శక్తి ఉన్నది. తన్ను తాను పరిశీలించుకొని, సమీక్షించుకొని వ్యాఖ్యానించుకోగల శక్తి ఉన్నది. మానవ చరిత్రలో ఇటువంటి ఆత్మపరిశీలన ఆదినుంచీ జరుగుతూనే వస్తున్నది. ఏది మంచి, ఏది చెడు, ఏది సుఖం, ఏది దుఃఖం, ఏది లక్ష్యం, ఏది గమ్యం అనే చింతన నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నది. మానవజాతి అంతా ఏ కాలంలోనూ, ఏ ఒక్క తాత్త్విక నిర్ణయాన్నీ సమగ్రంగా శిరసావహించకపోయినా, ఎప్పటికప్పుడు సమీక్ష, మథనం జరుగుతూ ఉండటం చారిత్రక సత్యం. మార్గోపదేశం చేసే మహనీయులు ఆవిర్భవిస్తూనే ఉన్నారు. కొన్ని కొన్ని సిద్ధాంతాలు స్థాపితం కావడం, కొంతకాలమైనా చలామణీలో ఉండటం, కాలక్రమాన పరాస్తం కావడం కనబడుతుంది. ఎప్పటికప్పుడు ఉన్నవాటిని సంస్కరించుకోవడం, కొత్త ప్రయోగాలు చేయడం సంభవిస్తూనే ఉన్నది.

మానవజీవితం భౌతికమైన అస్తిత్వానికి మాత్రమే పరిమితం కాదనీ, కాలాతీతమైన ఒక విశ్వ వ్యూహంలో అది ఒక అంతర్భాగమనీ పరిగణించే వారు ఎందరో ఉన్నారు. అనంతమైన అటువంటి విస్తృత దృష్టితో చూసినప్పుడు ఈ భౌతిక జీవితపు అర్థమే మారిపోయి మరేదో పరమార్థం గోచరిస్తుంది. జీవితానికి అతీతమైన ఒక లక్ష్యం, ప్రయోజనం ఏర్పడతాయి. అట్టి భావన వల్ల మానవుడు పరిపూర్ణుడు కాకపోయినా కనీసం సమగ్రత సాధించుకొనే ప్రయత్నంలో ముందుకు సాగగలుగుతాడు. ప్రస్తుత కాలంలో విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక పురోగతి సాధించి, యింకా సాధించే ప్రయ

్నంలో ఉన్న మానవ జాతి ఇటువంటి
్మ పరిశీలన జరుపుకోవలసిన తరుణం
ఆసన్నమైనట్లు గుర్తించవచ్చు.

మానవుడు సాధించే విజ్ఞాన ప్రగతి
మానవ జీవితాన్ని సుఖమయంగా, శాంతి
యంగా, ఉజ్వలంగా చేసేటందుకు ఉప
యోగపడాలి. లేని పక్షంలో అది నేల
కొచిన సాము కాగలదు. సుఖము, శాంతి
అటివి కేవలం భౌతిక విషయాలు
మాత్రమే కావు. పాక్షికంగానైనా మన
మస్సుకు సంబంధించినవని అంగీకరించి
తీరాలి. సాంకేతిక విజ్ఞాన శాస్త్రాల నూతన
విజయాలలో ఎంత భాగం సామూహి
కంగా ప్రజా బాహుళ్యానికి సుఖశాంతులు
సమకూర్చుతున్నవి? ముందే అనుకున్నట్లుగా
అవి అవసరాలను పెంచుతున్నాయి. ఆ
అవసరాలు తీరడంలో జాప్యం, కొరత
అవసరాలతో పాటే పెరిగిపోతున్నవి.
అందువల్ల అసంతృప్తి ఎక్కువ అవుతు
న్నది. మరోవిధంగా చెబితే అవసరాలు
కానివి కూడా అవసరాలేనని అనిపింపజేసే
ఒక భ్రాంతి వ్యాప్తమౌతున్నది. ఒక విధమ
యిన ఒక వ్యవస్థను నిర్మించుకుంటే, ఆ
అంచిన సమృద్ధికాని సుఖశాంతులు గాని
అవిస్తాయనే విశ్వాసం మరొక భ్రాంతిగా
పెరుగుతున్నది. అన్ని రకాల ఆదర్శాల
లాగానే ఈ విశ్వాసం కూడా ఒక ఆద
ర్శమై అందని పండుగా మిగిలి పోవటం
వల్ల అసంతృప్తి మరింత తీవ్రతర మౌతు
న్నది. కనుకనే మన చుట్టూ సమ్మో
హితం చేస్తూ ఉన్న ఇన్ని రకాల
భ్రాంతుల నుంచి విడుదల పొందడానికి
మానవుడు అంతర్ముఖుడు కావలసి
ఉంటుంది; చింతనపరుడు కావలసి
ఉంటుంది; నియమానువర్తి కావలసి
ఉంటుంది. ఇందుకు పనికి వచ్చే మాన
దాంశనే మనము అతీతాంశ అనుకుందాము.

తాత్త్వికులు కూడా ఇంచుమించు ఇదే దృక్పథంతో చర్చలు జరిపారు. భౌతిక జీవితానికి అధిక ప్రాధాన్యాన్ని యివ్వ డాన్ని చాలామంది తాత్త్వికులు నిరసించి ఆధిభౌతికత వైపు దృష్టి మరల్చు కోవల సిందిగా ఉద్బోధించారు. ఏ వాదాన్ని అయినా తెగలాడితే.అపార్థాలు, అపోహలు విమనస్కత రావటం సహజం. తాత్త్వికత ఆ పరిస్థితికి గురియై, ఆధునిక కాలంలో హేళనకు, తిరస్కారానికి గురియైంది. కనుక మానవునిలోని అతీతాంశను వాళ్లు ఎట్లా గుర్తించారో, దానికి వాళ్లు ఏ లక్ష ణాలు చెప్పారో ఆ జోలికి ప్రస్తుతం పోనక్కర లేదు.

అయినా హేతుబద్ధమైన మౌలిక విచారం చేయగల శక్తి మానవుడికి ఉన్న దని అంగీకరించటంతో ఎవరికీ అభి ప్రాయ భేదాలు లేవు గనుక, గతాన్ని, వర్తమానాన్ని సమీక్షించి, సమన్వయపర చుకొని, భవిష్యత్తును నిర్దేశించుకోగల శక్తినే అట్టి అతీతాంశగా గుర్తించటం వివాదాస్పదం కాబోదు.

స్థూలంగా మానవేతిహాసాన్ని పరిశీ లిస్తే ఒక్కమాట స్పష్టం అవుతుంది. ఆదిమ కాలం నుంచి నేటి దాకా జరిగిన జీవయాత్రలో మానవజాతి - 'నేను ఇది సాధించాలనుకున్నాను; ఇది అంతిమ గమ్యం; దానిని చేజిక్కించుకున్నాను' అనే సమ్యక్ పరితృప్తిని సాధించలేదు. సాధించింది తక్కువ; సాధించవలసినదే ఎక్కువ అనే మాట ఇంకా మిగిలిపోతు న్నది. కనుక ఇది అనంత జీవయాత్ర. పరిపూర్ణత అనేది లక్ష్యమైతే అది ఎక్కడ ఉన్నదో ఎప్పుడు సిద్ధిస్తుందో తెలియదు. ఈ లోపుగా మనం సాగుతున్న దారి సరియైనదేనా కాదా అని పదే పదే అనుశీ

లనం చేసుకోవటం తప్పనిసరి. దీనికి కొలమానం ఏమిటి?

కొలమానాన్ని వివరంగా వర్ణించబూనుకుంటే అభిప్రాయ భేదాలు, వైరుధ్యాలు వస్తాయి. కాని వాటికి భయపడనక్కర లేదు. భిన్నాభిప్రాయాలలో దేనికి ఉండే విలువ దానికి ఉంటుంది. మొత్తం మీద కావలసింది బహుజన సుఖం, బహుజన హితం. దీనిని మానవునిలోని అతీతాంశ ఎట్లా సాధించగలదు?

ఒక్క క్షణం మరొక ఆలోచన చేద్దాము. మానవునిలోని అతీతాంశ అన్నప్పుడు అక్కడి మానవుడు సమస్త మానవ జాతి ప్రతినిధి. అక్కడ వ్యక్తి ప్రశంస లేదు. అయినా ఆచరణలోకి వచ్చినప్పుడు ఆ అతీతాంశ కూడా వ్యక్తుల ద్వారానే బహిర్గతమై కార్యోన్ముఖం కావలసివస్తుంది. ఇక మానవ జాతి మానవ వ్యక్తుల సమూహం. వ్యక్తులుగా మానవులకు, కొందరు కొందరు సమానాసక్తులు గల వ్యక్తుల సమాజాలకు విడివిడిగా తమ వరకు మాత్రమే పరిమితమైన వాంఛలు, ఆశలు మొదలయినవి ఉంటాయి. అవి ఇతర వ్యక్తుల, సమాజాల ఆశలు, వాంఛలతో సంఘర్షణకు రావచ్చు. ఒకరినొకరు నెట్టివేసుకుంటూ, ఇతరులు ఏమయినా సరే మనం నిలబడాలి, ముందుకు పోవాలి అనే స్వార్థం ప్రబలవచ్చు. నైతికమయిన దృక్పథం కోల్పోయినప్పుడు ఈ స్వార్థం సార్వత్రిక అనర్థానికి దారితీయడం జరుగుతుంది. ఈ విధమయిన సంకుచిత స్వార్థం సైతం మానవ జాతి రక్తంలో నిష్ఠమైన ఒక గుణంగా కనబడుతుంది. ఇదొక యుద్ధోన్మాదం-పశు శక్తి విజృంభణ. ఇది ఎన్నడో గత కాలానికి చెందినది కాదు. ఆధునిక జగత్తులోనూ ఇది విజృంభమాణంగా కనబడుతుంది. ఏ కొందరో బహు సంఖ్యాకుల సుఖశాంతులను బలిగొని తమ లక్ష్యం సాధించడానికి వెనుదీయక పోవడం నేటి తీవ్ర అరాజక శక్తుల విలయ తాండవం వెనక చూడవచ్చు. ఇట్టి దారుణాలు మారణాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాల మూలంగా ఉత్పన్న మౌతున్నవని వేత్తలు వివరిస్తున్నప్పుడు, నేడు మన మొక గొప్ప వ్యవస్థగా పేర్కొంటున్న సామాజిక వ్యవస్థ కూడా విఫలమైన మాటనే బలపరచటం లేదా?

కనుక ఏ విధంగా చూచినా మానవునిలోని అతీతాంశ తన ఉనికిని నిరూపించుకొని, తన బలాన్ని సమీకరించుకొని మరొక్కసారి క్రియాశీలం కావలసిన ఆవశ్యకమే స్పష్టపడుతున్నది. ఆధునిక విజ్ఞాన సాంకేతిక ప్రగతి నేల నాలుగు చెరగులను దగ్గరకు తీసి మానవ జాతిని మూట గట్టింది. మునుపటి కంటె అందువలన మంచీ, చెడూ అతి త్వరితంగా విశ్వవ్యాప్తం కాగల అవకాశం పెరిగింది. ఇప్పుడు ఏ దుష్ట పరిణామం ఎక్కడ కలిగినా కనుమూసి తెరిచేలోగా లోకాన్ని చుట్టివేయగలదు. అందువలన మానవజాతి చేతులు కాలకముందే ఆకులు పట్టుకొనే విజ్ఞతను అత్యవసరంగా ప్రదర్శించవలసి ఉంది.

— ముదిగొండ వీరభద్ర శాస్త్రి

* May it please your Lordship.	* I trust you are in a good mood, as I have not read my brief.

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt.Ltd
1-1-60/5, Iftekar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyderabad-500 020.

Phone: 67148/66909.
Grams: CARDI CAP.
Telex: 0425-2043 NAAP IN

AN ADVANCED

TECHNOLOGY

FOR AN IMPROVED

QUALITY OF LIFE

NATCO

NATCO FINE PHARMACEUTICALS PVT. LTD.
Regd off: 1-10/12, Ashoknagar, Hyderabad-500 020.